## బురద రోడ్డుపై ప్రయాణం. విద్యార్థులకు భారం



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత కొన్ని రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా పాఠశాలకు వెళ్లే రోడ్డు మొత్తం గుంతలతో బురదమయమై ప్రయాణానికి అనుకూలంగా లేకుండా మారింది.గ్రామం నుండి పాఠశాల వరకు సుమారు ఒక కిలోమీటరు దూరం ఉండటంతో విద్యార్థులు ప్రతిరోజూ ఆ మార్గంలోనే ప్రయాణించాల్సి వస్తోందనీ విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. అధికారుల కంటికి ఈ దుస్థితి కనిపించకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఈ క్రమంలో పలువురు పిల్లలు రోడ్డు మీద జారి కిందపడిపోతుండగా, మరికొందరు పూర్తిగా వెళ్లలేక ఇంట్లోనే ఉండిపోతు చదువులకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ పరిస్థితిని పట్టించుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా వెంటనే స్పందించి కొత్త రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.

## బొంతపల్లి పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

**- 150 విద్యార్థులకు పంపిణీ**
**- సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి**

**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్రీడా దుస్తులను సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి స్వయంగా పంపిణీ చేశారు. విద్యార్థులు క్రీడా రంగంలో ప్రతిభ కనబరచాలని, ఆరోగ్యంగా ఉండేందుకు క్రీడలు ఎంతో ఉపయోగకరమని ఈ సందర్భంగా ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించగల సామర్థ్యం కలిగి ఉన్నారని పేర్కొంటూ, వారికి కావలసిన సదుపాయాలను అందించేందుకు సిజిఆర్ ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందుంటుందని హామీ ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో ఎంఈఓ రాంబాబు, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, విజయభాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, తుపాకుల రాజు, ఏ. కృష్ణ,గోపాల్, చక్రపాణి, వెంకట్ రెడ్డి, గణేష్, రమేష్, శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, సత్యనారాయణ, చంద్రారెడ్డి, సుధాకర్ రెడ్డి, జయపాల్ రెడ్డి, రాజు ,మహేష్,



చంద్రశేఖర్, దాసు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## నాణ్యత ప్రమాణాలు పాటించండి

**- సి సి రోడ్డు పనులు పరిశీలించినా ముప్పు శ్రీనివాస్ రెడ్డి**





**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్** మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటి పరిధి లోని శ్రీరామ్ నాగర్ కాలనీ వాసుల పిలుపుమేరకు నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి సి సి రోడ్డు పనులు ను పరిశీలించడానికి వచ్చారు. పనులు నాణ్యత గా వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకటరెడ్డి మరియు కాలనీ అధ్యక్షుడు రాఘవేంద్రరావు, జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మద్దిరెడ్డి రాజిరెడ్డి, మామిడాల సతీష్, శ్రీరామ్ నగర్ కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

## జర్నలిస్ట్ కాలనీ గణేష్ లడ్డును యువనేత కుమార్ యాదవ్ దక్కించుకున్నారు





**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:**

సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపల్ కాజిపల్లి జర్నలిస్ట్ కాలనీలో గత ఐదు రోజులుగా భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న గజనాధుడు సోమవారం నిమజ్జన శోభాయాత్రలో భాగంగా అన్నదానం తరువాత గణేష్ లడ్డు వేలంపాటలో స్థానిక కాజీపల్లి బిఆర్ఎస్ యువనేత కుమార్ యాదవ్ 83 వేల



రూపాయలకు దక్కించుకున్నారు. జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన నిమజ్జన శోభాయాత్రలో ఆయన లడ్డును మరోసారి సొంతం చేసుకున్నారు. గత సంవత్సరం కూడా ఆయనే లడ్డును గెలుచుకున్నారు. జర్నలిస్టులు ఆయనకు లడ్డును అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం స్థానిక చెరువులో ఘనంగా గణేష్ విగ్రహ నిమజ్జనం చేసారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,జర్నలిస్టులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## గణనాధునికి పూజలు నిర్వహించిన శంభు ప్రభాకర్

**మేడ్చల్ వాసవ తెలంగాణ**మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని కెఎల్ఆర్ వెంచర్ లోని మహేశ్వరి అపార్ట్మెంట్ లో ప్రతిష్టించిన గణేష్ మండపం వద్ద కృష్ణమూర్తి పంతులు ఆధ్వర్యంలో బి ఆర్ టి యు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరి అపార్ట్మెంట్ ప్రెసిడెంట్ రామలింగం, వైస్ ప్రెసిడెంట్ రమేష్, మాజీ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, నరేందర్ రెడ్డి, బయన్న, జగదీష్, వినోద్, డాక్టర్ శివకుమార్, రాజు పాల్గొన్నారు



## యూరియా కోసం 44 వ జాతీయ రహదారి పై రైతుల రాస్తారోకో

**- అధికారులను నిలదీసిన రైతులు**
**- జారుకున్న అధికారులు**

**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** యూరియా కోసం రైతుల ఆందోళనలకు దిగారు. 44 వ జాతీయ రహదారి పై రాస్తారోకో నిర్వహించి వాహనాలను అడ్డుకున్నారు.ఉమ్మడి తూప్రాన్ మనోహరబాద్ మండలాల్లో రైతులు రైతు వేదికల వద్ద అధికారులను రైతులు పెద్ద ఎత్తున నిలదీశారు.ఇంకా ఎన్ని రోజుకు కాలయాపన చేస్తారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన తెలిపారు అక్కడికి వచ్చిన పోలీసులు,తూప్రాన్ తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి పై రైతులు ఆగ్రహించి నిలదీయడంతో రైతులకు సర్ది చెప్పలేక



వెళ్ళిపోయాడు, ఇటు మనోహరబాద్ 44 వ జాతీయ రహదారి ఎన్ హెచ్ 44 పై అడ్డుగా కూర్చుని నిరసన వ్యక్తం చేసిన రైతులు.విషయం తెలుసుకున్న పోలీసులు రైతులకు నచ్చా చెప్పగా నేడు యూరియా సరఫరా కాకపోతే ఊరుకోమవి తేల్చి



చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా డౌన్ డౌన్ అంటూ పెద్ద నినాదాలు చేస్తూ మనోహరాబాద్ తాసిల్దార్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డుపై బయటయించారు.

## విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసి ఉన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన

**- జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ తారా చంద్ర రెడ్డి , చెరుకుపల్లి భరత సింహారెడ్డి**




**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు**
కుత్బుల్లాపూర్ లోని 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని ఎం.ఎన్.రెడ్డి కాలనీ ఫేస్ - 1 లో గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ తారా చంద్ర రెడ్డి తనయుడు చెరుకుపల్లి భరత సింహారెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ క్రమంలో దాదాపు 4,000 మంది భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సంపత్ గౌడ్, జనరల్ సెక్రెటరీ రవీందర్ గౌడ్, పరమేశ్వర్ గౌడ్, కరుణాకర్ రెడ్డి బిక్షపతి విజయ్ బాపిరెడ్డి సత్య రామ్, కవిత, శిరీష, స్వప్న మరియు అసోసియేషన్ సభ్యులు మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దండం పెడతాం సార్ యూరియా ఇప్పించండి



**- నిలదీసిన రైతులు.. వెళ్ళిపోయిన తూప్రాన్ తహసీల్దార్.**





**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** యూరియా కోసం ఉదయం 5 గంటలకు వచ్చిన రైతులు ఆందోళనలకు దిగారు. ఉమ్మడి తూప్రాన్ రైతు వేదిక వద్ద అధికారులను రైతులు పెద్ద ఎత్తున నిలదీశారు.ఇంకా ఎన్ని రోజుకు కాలయాపన చేస్తారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన తెలిపారు అక్కడికి వచ్చిన పోలీసులు,తూప్రాన్ తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి మరో రెండు రోజుల్లో యూరియా ఇస్తామని చెప్పడంతో ఆగ్రహించిన రైతులు గత పది రోజులుగా తిరుగుతున్నా మీకు పట్టడం లేదా ఇంకా ఎన్ని రోజులు రైతులను ఇలా ఇబ్బందులను గురి చేస్తారు అంటూ కాంగ్రెస్ డౌన్ డౌన్ అంటూ తహసీల్దార్ ని నిలదీయడంతో రైతులకు సర్ది చెప్పలేక అక్కడినుండి వెళ్ళిపోయిన తూప్రాన్ తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, పోలీసులు రైతులకు సర్ది చెప్పే ప్రయత్నం చేసినప్పటికి మహిళా లు ఇంటిపనులను వదిలి ఉదయం 5 గంటలకు వచ్చి క్యూ లైన్ 263 మందికి పైగా మహిళలు, రైతులు వచ్చి నిల్చుంటే 12 గంటలకు అధికారులు వచ్చి రెండు రోజుల తరువాత ఇస్తామని చెబుతార అంటూ రైతులు వినకుండా పోలిసులపై,తహసీల్దార్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు

